LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# రెటినోబ్లాస్టోమా కంటి కాన్సర్ గురించి అవగాహన పెంచిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైటథాన్ పరుగు

***ప్రత్యేక పరుగును ఫ్లాగ్ ఆఫ్ చేసిన గవర్నర్ మరియు పోలీస్ కమీషనర్***

హైదరాబాద్, మే 19, 2019: పిల్లలలో కంటి కాన్సర్ (రెటినోబ్లాస్టోమా) గురించి అవగాహనను పెంచడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) మే 19వ తేదీన 'వైటథాన్' పరుగు రెండవ ఎడిషన్ నిర్వహించింది . ఇది మే 13-19 తేదీలలో పాటిస్తున్న ప్రపంచ రెటినోబ్లాస్టోమా అవగాహనా వారాన్ని పురస్కరించుకుని జరపబడింది. ఈ కారణానికై నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన ఈ ప్రత్యేక పరుగును తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గవర్నర్ శ్రీ ఈఎస్ఎల్ నరసింహన్ మరియు కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ అంజని కుమార్ ఉదయం 6 గంటలకు ఫ్లాగ్ ఆఫ్ చేసారు.

తమ వైటథాన్ మొదటి ఎడిషన్ ద్వారా సేకరించిన నిధుల సహాయంతో ఎల్విపిఇఐ గత సంవత్సరం 1147 రెటినోబ్లాస్టోమా కేసులకు ఉచిత చికిత్సను అందించింది. ఈ సంవత్సరం ఇందులో పాల్గొన్న 3500కు పైగా వ్యక్తులు ఈ అంశానికి తమ మద్దతును ఇవ్వడానికి ముందుకువచ్చారు.

వైటథాన్ పరుగుద్వారా సేకరించిన నిధులు రెటినోబ్లాస్టోమా బాధిత పేద పిల్లలకు ఉచిత చికిత్సనివ్వడానికి, మరియు ఈ భయంకరమైన వ్యాధికి కొత్త చికిత్సా ఎంపికలను అన్వేషించడానికి భవిష్యత్తులో చేసే పరిశోధనకు వనరులను అందించడానికి వినియోగించబడుతాయి.

ప్రస్తుతకాలంలో వ్యాప్తిలో ఉన్న అరుదైన కాన్సరులలో ఒకటి రెటినోబ్లాస్టోమా. ఇది అత్యంత సాధారణంగా (90%) 3 ఏళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుంది. గత దశాబ్దంకన్నా ఎక్కువ కాలంలో ఎల్విపిఇఐ 2000కు పైగా రెటినోబ్లాస్టోమా రోగులకు చికిత్స చేసింది. ఈ రోగులలో 60 నుంచి 65% చికిత్స ఖర్చును భరించలేరు. ఎల్విపిఇఐ పేద రోగి కుటుంబానికి ఈ చికిత్సను ఉచితంగా అందిస్తున్నది. ఎల్విపిఇఐ ప్రతి సంవత్సరం 150 నుంచి 200 కొత్త కేసులకు చికిత్స చేస్తున్నది. ఇందులో 40% చివరి దశలలో ఉన్నవారు, 10% అవసానదశలో ఉన్నవారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది

LVPEI
So that all may see
L V Prasad Eye Institute

హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 180 దృష్టి కేంద్రాలున్నాయి. మరిన్ని వివరాలకు, www.lvpei.org చూడండి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఫోన్:  +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org